**Government City College (A)**
Nayapul, Hyderabad
Affiliated to Osmania University
Accredited with 2.76 B$^{++}$ Grade
https://gdcts.cgg.gov.in/charminar.edu

## Special Talk on Intellectual Property Rights

| | |
|---|---|
| Department | Zoology |
| Date: | 27-12-2022 |
| Title: | Awareness Program on Intellectual Property Rights |
| Name of the Resource Person | Sri. Kukatla Vara Prasad,<br>Asst. Controller of Patents and Designs,<br>Patents Office, Chennai |
| Summary | Sri. Kukatla Vara Prasad, Asst. Controller of Regional Office of Patents and Designs, South India. He participated as the keynote speaker in the awareness program on "Intellectual Property Rights" organized by the Department of Zoology, Government City College. He has given wide awareness on the topics of patents, trademarks, copy rights etc. Later, he said that inventions will be discovered every day in the future and humanity is looking towards new inventions, that want constant innovation and easy living. He also mentioned that in India with a population of 140 crores, only 70,000 applications are received every year, which is very less when compared to other countries. Unlike other living beings, man has discovered all the scientific inventions needed by mankind by using his creativity and thinking. This has nothing to do with age and degrees; it is the pair of eyes that a school boy discovers eye problems. He said that he invented it and got the patent right on it. City College students are advised to apply for patent rights under the guidance of their faculty members. Dr. Viplav Dutt Shukla, Vice Principal presided over the meeting and said that this conference is very important in the context of the efforts of the central government and the state governments in the name of an innovator in every household under the slogan Creative India-Innovative India. He said that the students will get inspired by learning about things like Pochampalli Pattu and Mallesham Asu Yantra. In this program Convener, Dr. V. Sreedevi, said that this program will help the educators and stake holders to protect their innovations and creative ideas by taking patents and copyrights for their research. Intellectual property rights are the legal rights given to the inventor or creator to protect their invention or creation for a certain period of time. Dr. K. Anand, Dr. Chittaranjan, Dr. D. Nagaraju, Dr. Narmada, Dr. Krishna Veni and other faculty members and students participated in the program. |
| Participants | 135 |

# GOVERNAMENT CITY COLLEGE(A), HYDERABAD

DEPARTMENT OF ZOOLOGY ORGANIZES AN AWARENESS PROGRAM ON

## INTELECTUAL PROPERTY RIGHTS

FOR ALL THE FACULTY MEMBERS AND STUDENTS ON 27/12/2022 AT 2.00 PM.

**Venue: Great Hall**

**Chair Person**



**Dr P. Bala Bhaskar**
**Principal**
**Govt. City College (A) Hyderabad**

**Resource person**




**Sri.Vara Prasad Kukatla**
**Asst. Controller of Patents and Disigns**
**Patents office Chennai**

| Convener | Co-Convener | Organizing Secretary |
|---|---|---|
| Dr.V.Sreedevi | Dr.K.Anand | Dr.B.Chittaranjan Rao |






# Sri Vara Prasad enlightening on IPR







Welcome
Department Of Zoology
GPS Map Camera
Hyderabad, Telangana, India
AH43, High Court, Ghansi Bazaar, Hyderabad, Telangana 500066, India
Lat 17.368472°
Long 78.469687°
27/12/22 02:33 PM GMT +05:30
Google


GPS Map Camera
Hyderabad, Telangana, India
AH43, High Court, Ghansi Bazaar, Hyderabad, Telangana 500066, India
Lat 17.368506°
Long 78.469705°
27/12/22 03:57 PM GMT +05:30
Google

# యువ ఆవిష్కరణలే దిక్సూచి



మాట్లాడుతున్న ప్రాంతీయ కమిషనర్ కూకట్ల వరప్రసాద్

చార్మినార్, డిసెంబర్ 27 : నిత్యం కొత్త ఆలోచనలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్న నేటితరం రోజుకో ఆవిష్కరణ చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారని దక్షిణ భారతదేశ పేటెంట్లు, డిజైన్ల ప్రాంతీయ కార్యాలయ కమిషనర్ కూకట్ల వరప్రసాద్ తెలిపారు. మంగళవారం సిటీ కాలేజీ జంతుశాస్త్ర విభాగం మేథోసంపత్తి హక్కులపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశంలో ఏడాదికి కేవలం 70వేల దరఖాస్తులు మాత్రమే అందుతున్నాయని, ఇతర దేశాలతో పోల్చితే మన దగ్గర నమోదయ్యేవి చాలా తక్కువ అన్నారు. విద్యార్థుల కంటి చూపు సమస్యలను దూరం చేసేలా ఓ పాఠశాల విద్యార్థి కళ్లజోడును ఆవిష్కరించి తన ప్రతిభను చాటుకున్నాడని గుర్తు చేశారు. అతడు తయారు చేసిన కళ్లజోడు కోసం పేటెంట్ హక్కులు పొందినట్లు తెలిపారు. అధ్యాపకుల మార్గదర్శకత్వంలో కాలేజీలో ఆవిష్కరణల్లో పాలుపంచుకుంటూ వారి పేటెంట్ కోసం దరఖాస్తు చేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవదత్ శుక్లా, అధ్యాపకులు శ్రీదేవి, ఆనంద్, చిత్తరంజన్‌దాస్, నాగరాజు, నర్మద, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో రోజుకో ఆవిష్కరణ

- కమిషనర్ కూకట్ల వరప్రసాద్
- మేధో సంపత్తి హక్కులపై సదస్సు



నవతెలంగాణ-ధూల్‌పేట్

భవిష్యత్తులో రోజుకో ఆవిష్కరణ ఆవిష్కృతమవుతుందని దక్షిణ భారతదేశ పేటంట్లు, డిజైన్ల ప్రాంతీయ కార్యాలయ కమిషనర్ కూకట్ల వరప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల జంతుశాస్త్ర విభాగం మేధో సంపత్తి హక్కులపై నిర్వహించిన సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. పేటంట్లు, ట్రేడ్ మార్కులు, కాపీ రైట్లు తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిత్య నూతనత్వాన్ని, సులభ జీవనాన్ని కోరుకుంటున్న మానవాళి కొత్త ఆవిష్కరణల వైపు చూస్తున్నదని అన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఏడాదికి కేవలం 70 వేల దరఖాస్తులే వస్తున్నాయని, ఇతర దేశాలతో పోల్చితే ఇది చాలా తక్కువని అన్నారు. ఇతర జీవాల కంటే భిన్నంగా మనిషి తన సృజనాత్మకతను, ఆలోచనను ఉపయోగించి మానవాళికి అవసరమైన వైజ్ఞానిక ఆవిష్కరణలనెన్నింటినో కనుగొన్నాడన్నారు. ఇందుకు వయసుతోనూ, డిగ్రీలతోనూ సంబంధంలేదని, పాఠశాల బాలుడు కంటి సమస్యలను కనిపెట్టే కండ్ల జోడును ఆవిష్కరించి దానిపై పేటంటు హక్కును పొందాడని తెలిపారు. సిటీ కళాశాల విద్యార్థులు తమ అధ్యాపకుల మార్గదర్శకత్వంలో పేటంటు హక్కుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.విప్లవ దత్ శుక్లా మాట్లాడుతూ క్రియేటివ్ ఇండియా-ఇన్నోవేటివ్ ఇండియా నినాదంతో కేంద్ర ప్రభుత్వం, ప్రతి ఇంటా ఒక ఆవిష్కర్త పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషి నేపథ్యంలో ఈ సదస్సు చాలా కీలకమైనదని అన్నారు. పోచంపల్లి పట్టు, మల్లేశం ఆసు యంత్రం వంటి విషయాలను తెలుసుకోవటం ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని అన్నారు. డాక్టర్.వి.శ్రీదేవి సమన్వయం చేసిన ఈ సదస్సు లో డాక్టర్.కె.ఆనంద్, డాక్టర్.చిత్తరంజన్, డాక్టర్.డి.నాగరాజు, డాక్టర్.నర్మద, డాక్టర్.కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

Date: 28/12/2022, Edition: HYDERABAD, Page: 1
Source : https://epaper.navatelangana.com/

# నూతన ఆవిష్కరణలు రావాలి

## దక్షిణ భారతదేశ పేటంట్లు, డిజైన్ల కమిషనర్

**దిశ, చార్మినార్ :** నిత్య నూతనత్వాన్ని, సులభతర జీవనాన్ని కోరుకుంటున్న మానవాళి కొత్త ఆవిష్కరణల వైపు చూస్తున్నదని దక్షిణ భారతదేశ పేటంట్లు, డిజైన్ల ప్రాంతీయ కార్యాలయ కమిషనర్ కూకట్ల వరప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల జంతుశాస్త్ర విభాగం మేధో సంపత్తి హక్కులపై మంగళవారం నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పేటంట్లు, ట్రేడ్ మార్కులు, కాపీ రైట్లు తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఏడాదికి కేవలం డెబ్బై వేల దరఖాస్తులే వస్తున్నాయని, ఇతర దేశాలతో పోల్చితే ఇది చాలా తక్కువని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ దత్ శుక్లా మాట్లాడుతూ.. క్రియేటివ్ ఇండియా, ఇన్నోవేటివ్ ఇండియా నినాదంతో కేంద్ర ప్రభుత్వం, ప్రతి ఇంటా ఒక ఆవిష్కర్త పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి నేపథ్యంలో ఈ సదస్సు చాలా కీలకమైందని చెప్పారు. పోచంపల్లి పట్టు, మల్లేశం ఆసు యంత్రం వంటి విషయాలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని అన్నారు. డాక్టర్ వి.శ్రీదేవి, డాక్టర్ కె.ఆనంద్, డాక్టర్ చిత్తరంజన్, డాక్టర్ డి.నాగరాజు, డాక్టర్ నర్మద, డాక్టర్ కృష్ణ వేణి పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న కమిషనర్ కూకట్ల వరప్రసాద్

CATION (B.Ed)
l (Dist), T.S. - 501301
oved by NCTE)
ategory 2022-23
s. The Vacancies as follows:
eping 5% of the English
seats Minimum in
o the office on or
170, 9703876786

Wed, 28 December 2022
https://epaper.dishadaily.com/c/71256044

సాక్షి

## భవిష్యత్‌లో రోజుకో ఆవిష్కరణ

చార్మినార్: భవిష్యత్‌లో రోజుకో ఆవిష్కరణ ఉంటుందని, నిత్య నూతనత్వాన్ని, సులభ జీవనాన్ని కోరుకుంటున్న మానవాళి కొత్త ఆవిష్కరణల వైపు చూస్తోందని దక్షిణ భారతదేశ పేటెంట్లు, డిజైన్ల ప్రాంతీయ కార్యాలయ కమిషనర్ వరప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల జంతుశాస్త్ర విభాగం మేధో సంపత్తి హక్కులపై నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథి, ప్రధాన వక్తగా పాల్గొన్న వరప్రసాద్ పేటెంట్లు, ట్రేడ్ మార్కులు, కాపీ రైట్లు తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ఏడాదికి కేవలం 70 వేల దరఖాస్తులే వస్తున్నాయని, ఇతర దేశాలతో పోలిస్తే ఇది చాలా తక్కువనన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా మాట్లాడుతూ.. క్రియేటివ్ ఇండియా–ఇన్నోవేటివ్ ఇండియా నినాదంతో ప్రతి ఇంట్లో ఆవిష్కర్త పేరుతో ప్రభుత్వాలు చేస్తున్న కృషి నేపథ్యంలో ఈ సదస్సు చాలా కీలకమైందన్నారు. పోచంపల్లి పట్టు, మల్లేశం ఆసు యంత్రం వంటి విషయాలను తెలుసుకోవడంతో విద్యార్థులు స్ఫూర్తి పొందుతారన్నారు. డాక్టర్ వి.శ్రీదేవి, డాక్టర్ కె.ఆనంద్, డాక్టర్ చిత్తరంజన్, డాక్టర్ డి.నాగరాజు, డాక్టర్ నర్మద, డాక్టర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కూకట్ల వరప్రసాద్

Date: 28/12/2022, Edition: Hyderabad(Charminar), Page: 9
Source : https://epaper.sakshi.com/